# ఇండియన్ జాగ్రఫీ

## నీటిపారుదల – బహుళార్థ సాధక పథకాలు

**1.** భారీ నీటిపారుదల ప్రాజెక్టులు అని వేటిని పేర్కొంటారు?

1) 20,000 హెక్టార్ల కంటే ఎక్కువ భూమికి నీటిపారుదల (ఆయకట్టు) సౌకర్యాన్ని కలిగించే ప్రాజెక్టులు.

2) 10,000 హెక్టార్ల కంటే ఎక్కువ భూమికి నీటిపారుదల (ఆయకట్టు) సౌకర్యాన్ని కలిగించే ప్రాజెక్టులు.

3) 5,000 హెక్టార్ల కంటే ఎక్కువ భూమికి నీటిపారుదల (ఆయకట్టు) సౌకర్యాన్ని కలిగించే ప్రాజెక్టులు.

4) 15,000 హెక్టార్ల కంటే ఎక్కువ భూమికి నీటిపారుదల (ఆయకట్టు) సౌకర్యాన్ని కలిగించే ప్రాజెక్టులు.

**2.** 1950 – 51 నాటికి దేశంలో ఎంత భూమికి నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించారు?

1) 10.2 మి. హెక్టార్లు 2) 22.6 మి. హెక్టార్లు

3) 36.1 మి. హెక్టార్లు 4) 4.3 మి. హెక్టార్లు

**3.** 2013 – 14 నాటికి దేశంలో సుమారు ఎంత భూమికి నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించారు?

1) 54.9 మి. హెక్టార్లు 2) 79.4 మి. హెక్టార్లు

3) 90.0 మి. హెక్టార్లు 4) 102.4 మి. హెక్టార్లు

**4.** దేశంలో అత్యధికంగా భూమికి ఏ పద్ధతుల ద్వారా నీటిపారుదల సౌకర్యాలను కల్పిస్తున్నారు?

1) బావులు, గొట్టపు బావులు 2) చెరువులు

3) కాలువలు 4) ఏవీకావు

**5.** బావుల ద్వారా ఎక్కువ భూమికి నీటిపారుదల సౌకర్యాన్ని కల్పిస్తున్న రాష్ట్రం ఏది?

1) పంజాబ్ 2) పశ్చిమ్ బంగ 3) మధ్యప్రదేశ్ 4) ఉత్తర్ ప్రదేశ్

**6.** నీటిపారుదల సౌకర్యం కల్పిస్తున్న భూమిలో అత్యధిక శాతం బావుల కింద సాగవుతున్న రాష్ట్రం ఏది?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) రాజస్థాన్ 3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్

**7.** కాలువల ద్వారా అత్యధిక భూమి ఏ రాష్ట్రంలో సాగు అవుతోంది?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) పంజాబ్ 3) పశ్చిమ్ బంగ 4) తమిళనాడు

**8.** కింది ఏ ప్రాంతంలో చెరువుల ద్వారా నీటిపారుదల అధికంగా ఉంది?

1) ఉత్తర మైదాన ప్రాంతం 2) దక్కన్ పీఠభూమి ప్రాంతం

3) తీరమైదాన ప్రాంతాలు 4) హిమాలయ పర్వత ప్రాంతాలు

**9.** చెరువుల ద్వారా ఏ రాష్ట్రంలో అత్యధిక భూమి సాగు అవుతోంది?

1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ 3) కర్ణాటక 4) తమిళనాడు

**10.** దేశంలో నీటిపారుదల పద్ధతులను మెరుగు పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఏ సంవత్సరంలో ఆయకట్టు అభివృద్ధి పథకాన్ని ప్రకటించింది?

1) 1981 – 82 2) 1974 – 75 3) 1986 – 87 4) 1976 – 77

**11.** సాగవుతున్న దానిలో అత్యధిక శాతం భూమి కాలువల కింద ఉన్న రాష్ట్రం ఏది?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) హరియాణా 3) పంజాబ్ 4) ఆంధ్రప్రదేశ్

**12.** 'మయూరాక్షి', 'కాంగ్‌సబాతి' ప్రాజెక్టులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?

1) పశ్చిమ్ బంగ 2) బిహార్ 3) హిమాచల్‌ప్రదేశ్ 4) కేరళ

**13.** కిందివాటిలో రాజస్థాన్‌లో ఉన్న కాలువ ఏది?

1) బనాస్ కాలువ 2) ఘగ్గర్ కాలువ 3) ఇందిరాగాంధీ కాలువ 4) అన్నీ

**14.** ఉకాయ్, కాక్రపర, సర్దార్ సరోవర్ ప్రాజెక్టులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?

1) గుజరాత్ 2) మధ్యప్రదేశ్ 3) మహారాష్ట్ర 4) ఉత్తర్ ప్రదేశ్

**15.** 'రుద్రమాత కాలువ' ఏ రాష్ట్రంలో ఉంది?

1) తెలంగాణ 2) తమిళనాడు 3) పంజాబ్ 4) గుజరాత్

**16.** మెట్టూరు కాలువ ఏ నదికి సంబంధించింది?

1) గంగా నది 2) సింధూ నది 3) నర్మదా నది 4) కావేరి నది

**17.** కేరళ రాష్ట్రంలో ఉన్న ప్రసిద్ధి చెందిన కాలువ ఏది?

1) భైరవానితిప్ప కాలువ 2) సర్‌హింద్ కాలువ 3) శారద కాలువ 4) మలంపూజ కాలువ

**18.** కిందివాటిలో దేశంలోనే అత్యంత పొడవైన ఆనకట్ట ఏది?

1) బాక్రానంగల్ 2) హీరాకుడ్ 3) నాగార్జున సాగర్ 4) కృష్ణరాజ సాగర్

**19.** "రవిశంకర్" నీటిపారుదల పథకాన్ని ఏ నదిపై నిర్మించారు?

1) నర్మద 2) చంబల్ 3) మహానది 4) గోదావరి

**20.** ప్రవర, ముతా, నీరా, గిర్నాల్ కాలువలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?

1) మహారాష్ట్ర 2) మధ్యప్రదేశ్ 3) గుజరాత్ 4) అరుణాచల్‌ప్రదేశ్

**21.** శబరిగిరి నీటిపారుదల ప్రాజెక్టు ఏ నదిపై ఉంది?

1) పెరియార్ నది 2) పంబా నది 3) బరాక్ నది 4) ఇడుక్కి నది

**22.** భవాని రిజర్వాయర్ ద్వారా ఏ రాష్ట్రానికి నీటిపారుదల సౌకర్యం కలుగుతోంది?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) కేరళ 3) తమిళనాడు 4) మహారాష్ట్ర

**23.** కిందివాటిలో కేరళ – తమిళనాడు రాష్ట్రాల మధ్య వివాదాస్పదమైన ప్రాజెక్టు ఏది?

1) గిర్నా ప్రాజెక్టు 2) కుందా ప్రాజెక్టు

3) ముళ్ల పెరియార్ ప్రాజెక్టు 4) కాలిండి ప్రాజెక్టు

**24.** దేశంలో అతిపెద్ద "బహుళార్థసాధక" పథకం ఏది?

1) నాగార్జునసాగర్ 2) హీరాకుడ్ 3) ఆల్మట్టి 4) బాక్రానంగల్

**25.** జవహర్, లాల్‌బహదూర్ కాలువలు ఏ ప్రాజెక్టుకు సంబంధించినవి?

1) నాగార్జునసాగర్ 2) జయక్‌వాడి ప్రాజెక్టు

3) తావా ప్రాజెక్టు 4) గాంధీసాగర్ ప్రాజెక్టు

**26.** తుంగభద్ర ప్రాజెక్టు ఏ రాష్ట్రాల ఉమ్మడి పథకం?

1) ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ 2) తెలంగాణ – కర్ణాటక

3) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ – కర్ణాటక 4) ఆంధ్రప్రదేశ్ – తమిళనాడు

**27.** కింది ఏ పథకం ద్వారా దిల్లీ నగరానికి మంచినీటిని సమకూరుస్తున్నారు?

1) కోసి పథకం
2) రామ్‌గంగా పథకం
3) గండక్ పథకం
4) చంబల్ పథకం

**28.** మధ్యప్రదేశ్‌లోని గాంధీసాగర్ ఆనకట్ట, రాజస్థాన్‌లోని రాణీ ప్రతాప్‌సాగర్, జవహర్‌సాగర్ ఆనకట్టలు ఏ నదిపై ఉన్నాయి?

1) సట్లెజ్ నది
2) సబర్మతి నది
3) మాహి నది
4) చంబల్ నది

**29.** కిందివాటిలో "దామోదర్ వ్యాలీ కార్పొరేషన్" లో భాగమైన పథకం/ పథకాలు ఏవి?

1) తిలైయా, పంచట్
2) కోనార్
3) మైదాన్
4) అన్నీ

**30.** ఫరక్కా ఆనకట్ట ఏ నదిపై ఉంది?

1) కోసీ నది
2) గంగా నది
3) దామోదర్ నది
4) శారదా నది

**31.** దేశంలో అత్యంత పొడవైన పంట కాలువ ఏది?

1) శారదా కాలువ
2) జవహర్ కాలువ
3) ఇందిరాగాంధీ కాలువ
4) సరస్వతీ కాలువ

**32.** ఇందిరాగాంధీ కాలువకు ఏ పథకం నుంచి నీటిని అందిస్తున్నారు?

1) చంబల్ పథకం
2) బియాస్ పథకం
3) బాక్రానంగల్ డ్యాం
4) కోసీ పథకం

**33.** "పైఠాన్ ఆనకట్ట" ఏ రాష్ట్రంలో ఉంది?

1) మహారాష్ట్ర
2) మధ్యప్రదేశ్
3) గోవా
4) చత్తీస్‌గఢ్

**34.** మహారాష్ట్రలోని ఏ జిల్లాలో గోదావరి నదిపై బాబ్లీ ఆనకట్టను నిర్మించారు?

1) నాగ్‌పూర్ జిల్లా
2) నాందేడ్ జిల్లా
3) ఔరంగాబాద్ జిల్లా
4) పుణె జిల్లా

**35.** పానమ్, కర్జన్ ప్రాజెక్టులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?

1) మహారాష్ట్ర
2) మధ్యప్రదేశ్
3) గుజరాత్
4) హరియాణా

**36.** వివాదాస్పదమైన "తెహ్రీడ్యామ్" ఏ నదిపై ఉంది?

1) గంగా నది
2) కోసీ నది
3) భగీరథి నది
4) యమునా నది

**37.** "సర్దార్ సరోవర్ ప్రాజెక్టు" ఏ నదిపై ఉంది?

1) నర్మదా నది
2) యమునా నది
3) గంగా నది
4) సట్లెజ్ నది

**38.** "చిప్కో ఉద్యమం" ఏ ఆనకట్ట నిర్మాణానికి వ్యతిరేకంగా వచ్చింది?

1) సర్దార్ సరోవర్ ఆనకట్ట
2) తెహ్రీ ఆనకట్ట
3) జయక్‌వాడి ఆనకట్ట
4) భీమా ఆనకట్ట

**39.** కృష్ణా నదిపై నిర్మించిన 'భీమా' ప్రాజెక్టు ఏ రాష్ట్రంలో ఉంది?

1) కర్ణాటక
2) ఆంధ్రప్రదేశ్
3) మహారాష్ట్ర
4) మధ్యప్రదేశ్

**40.** మహారాష్ట్రలోని "జయక్‌వాడి ప్రాజెక్టు" ఏ నదిపై ఉంది?

1) కృష్ణా నది
2) భీమా నది
3) గోదావరి నది
4) మంజీరా నది

**41.** కావేరి జల వివాదం ఏయే రాష్ట్రాల మధ్య ఉంది?

1) తమిళనాడు – కేరళ
2) కేరళ – కర్ణాటక
3) కర్ణాటక – ఆంధ్రప్రదేశ్ (ఉమ్మడి)
4) తమిళనాడు – కర్ణాటక

**42.** కావేరి నదిపై ఉన్న "హోగినేకల్ నీటిపారుదల ప్రాజెక్టు" ఏయే రాష్ట్రాల మధ్య వివాదాస్పదంగా మారింది?

1) కేరళ – కర్ణాటక  2) తమిళనాడు – కర్ణాటక
3) కేరళ – తమిళనాడు  4) తెలంగాణ – కర్ణాటక

**43.** "రాజ్‌ఘాట్ డ్యామ్" ఏ నదిపై ఉంది?

1) చంబల్ నది  2) యమునా నది  3) బెట్వా నది  4) సోన్ నది

**44.** "జస్వంత్ సాగర్ రిజర్వాయర్" ఏ నదిపై ఉంది?

1) లూని నది  2) మాహి నది  3) సబర్మతి నది  4) చంబల్ నది

**45.** "ఉద్యోగమండల్ కాలువ" ఏ రాష్ట్రంలో ఉంది?

1) కర్ణాటక  2) మహారాష్ట్ర  3) ఉత్తర్ ప్రదేశ్  4) కేరళ

**46.** చంబల్ ప్రాజెక్టు ఏయే రాష్ట్రాల ఉమ్మడి పథకం?

1) రాజస్థాన్ – మధ్యప్రదేశ్  2) మధ్యప్రదేశ్ – ఉత్తర్ ప్రదేశ్
3) ఉత్తర్ ప్రదేశ్ – రాజస్థాన్  4) రాజస్థాన్ – గుజరాత్

**47.** 'మతతిల్లా ప్రాజెక్టు' ఏయే రాష్ట్రాల ఉమ్మడి పథకం?

1) ఉత్తర్ ప్రదేశ్ – బిహార్  2) బిహార్ – పశ్చిమ్ బంగ
3) ఉత్తర్ ప్రదేశ్ – మధ్యప్రదేశ్  4) మధ్యప్రదేశ్ – ఛత్తీస్‌గఢ్

**48.** రిహంద్ ప్రాజెక్టు ఏ రాష్ట్రంలో ఉంది?

1) హిమచల్‌ప్రదేశ్  2) పంజాబ్  3) హరియాణా  4) ఉత్తర్ ప్రదేశ్

**49.** "కోయ్‌నా ప్రాజెక్టు" ఏ రాష్ట్రంలో ఉంది?

1) మధ్యప్రదేశ్  2) మహారాష్ట్ర  3) కర్ణాటక  4) తెలంగాణ

**జవాబులు**

1-2; 2-2; 3-3; 4-1; 5-4; 6-3; 7-1; 8-2; 9-4; 10-2; 11-3; 12-1; 13-4; 14-1; 15-4; 16-4; 17-4; 18-2; 19-3; 20-1; 21-2; 22-3; 23-3; 24-4; 25-1; 26-3; 27-2; 28-4; 29-4; 30-2; 31-3; 32-2; 33-1; 34-2; 35-3; 36-3; 37-1; 38-2; 39-3; 40-3; 41-4; 42-2; 43-3; 44-1; 45-4; 46-1; 47-3; 48-4; 49-2.

**రచయిత: ఎస్.వి.నారాయణ**